అణగారిన వర్గాల అక్షర దారి సావిత్రిబాయి

- ఘనంగా భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి
- కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సావిత్రిబాయి పూలేకు నివాళి

ఆధునిక భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, అణగారిన వర్గాల అక్షరదారి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంక్షేమ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిపిన వేడుకల్లో ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి సావిత్రిబాయి దేశానికి, ముఖ్యంగా మహిళల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

వక్తలు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే తన భర్త వద్దనే అక్షర జ్ఞానం సంపాదించుకుని భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఎదిగి అనేక మంది మహిళలకు, బడుగు, బలహీన వర్గాల వారికి చదువు చెప్పిందన్నారు. అనేక అవమానాలు, దాడులు సైతం ఎదుర్కొని సొంతంగా పాఠశాల స్థాపించి చదువులు చెప్పించిన ఘనత సావిత్రిబాయి పూలేది అన్నారు. అదే విధంగా ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు అనేక మందికి సేవలు చేశారని, చివరకు ఆ ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10వ తేదీన ఆమె కన్నుమూశారని విచారం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలు, సమాజం కోసం సేవ చేసిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నేటి యువత, మహిళలు నడవాలన్నారు.
– కూకట్‌పల్లి



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాతపల్లి శివశంకర్ తదితరులు



కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.భవాని, ఉపాధ్యాయులు



కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తూ..



జేఎన్‌టీయూ ప్రగతినగర్ ఆటోస్టాండ్ వద్ద..

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్ఎస్, సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహం, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహా యోధురాలు సావిత్రిబాయి పూలే అని, ప్రతి విద్యార్థి ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో డా.ఎంఏ మాలిక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్, అధ్యాపకులు డా.టి.రవికుమార్, బి.జోసెఫ్ రాజు, డా.కరుణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో...

సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు కూకట్‌పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళా లోకానికి ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే అని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయూ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రిబాయి పూలే కృషి ఫలితంగా మహిళల పురోగతి సాధ్యమౌతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గుర్రం చెన్న కేశవరెడ్డి, సంఘ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి ఆనంద్‌రెడ్డి, కూకట్‌పల్లి మండల శాఖ అధ్యక్షకార్యదర్శులు నరేందర్‌గౌడ్, నర్సిములు, ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ కార్యాలయంలో నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిరునీలం, ప్రధానకార్యదర్శి షేక్ అష్రఫ్, సహ అధ్యక్షుడు సాయికుమార్, యాదగిరి, రాజ్‌కుమార్, పగుడాల వెంకటేష్, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కట్టా వారి సేవా కేంద్రంలో...

కేపీహెచ్‌బీకాలనీ: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీ ఫేజ్-3లోని కట్టా వారి సేవా కేంద్రంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కట్టా నరసింగరావు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో...

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో మూసాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కర్క దాకయ్య, కర్క రవీందర్, పాతపల్లి వెంకటేష్, జెల్ల సురేష్, పాతపల్లి కృష్ణ, ఎండీ సలీం, చెన్నా రెడ్డి, బి.మల్లేష్, బి.విజయ్, వి.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో...

మూసాపేట: మూసాపేట ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మూసాపేట హనుమాన్ చౌక్ వద్ద సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరై మాట్లాడుతూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకర్‌రావు, వినోద్‌కుమార్, మనోహర్, శైలేష్, గున్నాల వినోద్, మంగమ్మ, ఎర్రస్వామి, అజయ్, సాయి, మహేందర్, చంద్రరెడ్డి, జానకి, ప్రశాంత్‌రెడ్డి, యోగేష్, కిషోర్, అభిలాష్ తదిరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో...



సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్



సావిత్రిబాయికి నివాళులు అర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

భాగ్యనగర్‌కాలనీ: శంషీగూడ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ పనుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎన్‌టీఆర్ నగర్, మొగులాంబ బస్తీ, పీజేఆర్‌నగర్, జన్మభూమికాలనీల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి మెదడు వాపు వ్యాక్సినేషన్

ఆల్విన్‌కాలనీ: మెదడువాపు వ్యాధి రాకుండా 9 నుంచి 18 నెలలలోపు పిల్లలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న జేఈ వ్యాక్సిన్‌ను ప్రతి బుధ, శనివారాల్లో ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కమిటీ హాలులో అందుబాటులో ఉంచనున్నట్లు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్నారులకు అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్నారు. 4వ తేదీ బుధవారం ఉదయం 10 నుంచి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

8న సంక్రాంతి ముగ్గుల పోటీలు

బాలానగర్: ప్రతి సంవత్సరం బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీ ఆదివారం బాలానగర్ డివిజన్‌లో సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని, ఈ పోటీలో పాల్గొన దలచిన వారు సెల్: 7386585979 నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో మంగళవారం నూతన సంవత్సరం 2023 కేలండర్‌ను మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, నాయకులు అంబటి శ్రీనివాస్, తూము నిఖిల్ కుమార్, భూమయ్య, క్రాంతి, నరేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

సుభాష్‌నగర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తరమ్మ దేవినగర్(పీపీనగర్)రోడ్డు నంబర్.4లో 'సాక్షి' ఆధ్వర్యంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ (ఎస్‌పీఆర్) సౌజన్యంతో సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఈ పోటీలు ఉంటాయని, ఎవరి ముగ్గులు వారే తెచ్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు. చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఉంటుందని, ఉత్తమ ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులే కాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు సెల్: 9666655726, 7989383158 నంబర్లలో సంప్రదించాలన్నారు.



జెడ్సీ మమతకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కూకట్‌పల్లి: తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంఘం సభ్యులు మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమతను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిరు నీలం, ప్రధాన కార్యదర్శి షేక్ అష్రఫ్, సహ అధ్యక్షుడు సాయికుమార్, ఉపాధ్యక్షుడు కాసాని రవీందర్, జబీన్‌యాదగిరి, రాజ్‌కుమార్, మూసాపేట సర్కిల్ అధ్యక్షుడు పగుడాల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సుభాష్ గౌడ్, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ బాయ్, ఎస్ఎఫ్ఏ నాయకులు కుమార్, లక్ష్మీ, పవన్, రాములు, శివరాత్రి రవికుమార్, ఆంజనేయులు, వీరాస్వామి, మల్లేష్ తదితరులు ఉన్నారు.



కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ పాలక్‌గా విజయశాంతి



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న మూసాపేట కార్పొరేటర్ మహేందర్ తదితరులు

శుభాకాంక్షలు తెలిసిన కార్పొరేటర్ మహేందర్ తదితరులు

మోతీనగర్: రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు సాధారణ ఎన్నికలు వచ్చినా కాషాయ జండా ఎగరవేయడం ఖాయమని మూసాపేట బీజేపీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పేర్కొన్నారు. ప్రముఖ సినీనటి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు విజయశాంతి కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ పాలక్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం కార్పొరేటర్ మహేందర్ ఆమె నివాసంలో విజయశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విజయశాంతికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు టింగిల్కర్ నాగేశ్వరరావు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పిట్ల మనోహర్, నాయకులు పి.సతీష్ కుమార్, తులసిరాం, రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఓబీసీ ఉపాధ్యక్షుడు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీలక్ష్మీ యాదవ్, విజయ్, బొంత హరికృష్ణ, ఏడుకొండలు



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఓబీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్, కార్పొరేటర్ మహేందర్ తదితరులు

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మహేష్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా సీఎం సహాయనిధి ఆదుకుంటుందని, అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలు, అభాగ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూగి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో అత్యవసరం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ఎల్లమ్మబండకు చెందిన మహేష్‌కు రూ.80 వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవడమే లక్ష్యం



స్థల పరిశీలనలో మాధవరం కాంతారావు తదితరులు

కూకట్‌పల్లి: రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ నేతలు అడుగులు వేస్తున్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పాలక్‌లను ఏర్పాటు చేసి బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని కూకట్‌పల్లి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పేర్కొన్నారు. ఈ నెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బూత్ అధ్యక్షులతో వర్చువల్ పద్ధతిలో సమావేశం కానున్నారని, ఈ నేపథ్యంలో బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఫతేనగర్ ప్రాంతంలోని ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులోని తెలంగాణ గార్డెన్స్‌లో స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరై మాట్లాడుతూ.. జేపీ నడ్డా వర్చువల్ సమావేశానికి బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, భక్తి కేంద్రం ఇన్‌చార్జిలు తప్పకుండా హాజరు కావాలని, ఇప్పటికే భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే బూత్ అధ్యక్షుల ద్వారా ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, బోగస్ ఓట్లను సైతం గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు శంకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆలివ్'లో సంక్రాంతి సంబరాలు ప్రారంభం



నిర్వాహకుడు దొర రాజుతో కలిసి సంబరాలను ప్రారంభిస్తున్న గాయని కుమారి శ్రీలలిత

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయూ రోడ్డులోని ఆలివ్ మిఠాయి దుకాణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సంబరాలను ప్రముఖ గాయని శ్రీలలిత ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అష్టలక్ష్మి వైభవం, దశావతారాలు, పల్లె వాతావరణం, గంగిరెద్దుల విన్యాసాలతో పాటు పల్లె వాతావరణం ఉట్టిపడేలా అలంకరణ చేశారు. పట్టణ ప్రజలకు మన సంస్కృతి సంప్రదాయాలు వివరంగా తెలియజేసేందుకే ఈ ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు దొర రాజు తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

బాలానగర్: అనారోగ్యం కారణంతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ప్లాట్ నంబర్ 2, పద్మానగర్ ఫేజ్-1, చింతల్‌లో నివాసముండే దిలీప్‌కుమార్, సూర్యదేవర వెంకట శివ నాగ మల్లేశ్వరి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. మల్లేశ్వరి తండ్రి కసుకుర్తి మల్లికార్జునరావుకి ఇద్దరూ కూతుర్లు కావడంతో పెద్ద కూతురైన మల్లేశ్వరి వద్దే ఉంటున్నాడు. దీంతో ఇటీవల మల్లేశ్వరి తల్లి చనిపోవడంతో తండ్రి మానసికంగా బాధపడుతూ ఆందోళనగా ఉంటున్నాడు. అదే విధంగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఈ నెల 2వ తేదీన సుమారు ఉదయం 3 గంటల సమయంలో వీరు ఉండే బిల్డింగ్‌లోనే అద్దెకు ఉంటున్న క్యాబ్ డ్రైవర్ ఉదయం ఎయిర్‌పోర్టులో ఎవరినో తీసుకురావటానికి వెళ్తుండగా బయట మెయిన్ గేటుకు కేబుల్ వైర్‌తో మల్లికార్జురావు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చూసి విషయం మల్లేశ్వరికి తెలుపగా వారు వచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు. అనారోగ్య సమస్యలతోనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

'రవీంద్రభారతి'లో ఘనంగా 'రవీంద్ర దర్పన్'



నృత్య ప్రదర్శన చేస్తున్న రవీంద్రభారతి చిన్నారులు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ ఫేజ్-3లోని రవీంద్ర భారతి విద్యా సంస్థ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదాపూర్ డీసీపీ కె.శిల్పవల్లి, గౌరవ అతిథిగా రవీంద్ర భారతి విద్యా సంస్థ ఎండీ రేవంత్‌లు విచ్చేసి జ్యోతి వెలిగించి రవీంద్ర దర్పన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ ఎండీ రేవంత్ మాట్లాడుతూ.. పిల్లల ఉన్నతికి రవీంద్ర భారతి విద్యా సంస్థ ఎంతగానో తోడ్పతుందని, దీనికి కారణం ప్రత్యేకమైన విద్యా విధానం అవలంభించడమే అని అన్నారు. పాఠశాల యాన్యువల్ రిపోర్టును ప్రధానోపాధ్యాయులు శిరీష తల్లిదండ్రులకు తెలిపారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా పార్వతి కల్యాణం, సైరా, కాంతార పాటలకు నృత్య ప్రదర్శనలు, జైజవాన్ వంటి భావనాత్మకమైన పాటలకు నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి



పనులు పరిశీలిస్తున్న మాధవరం రంగారావు

ఆల్విన్‌కాలనీ: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి సూచనల మేరకు సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం పరిశీలించారు. డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్-1 నల్లపోచమ్మ ఆలయం వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ వర్కు ఇన్‌స్పెక్టర్ గురువా రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, కమిటీ సభ్యులు కుమారచారి, రఘు, రాంరెడ్డి, యాదయ్య, రవీందర్, మోహన్‌రావు, కాలనీవాసులు పాల్గొన్నారు.



చెత్తను తొలగింపజేయిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మాస్ క్లీనింగ్ డ్రైవ్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ బోరబండ రైల్వే స్టేషన్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది, రాంకీ సంస్థ సహకారంతో మంగళవారం స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. బోరబండ స్టేషన్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ, టిప్పర్లతో డంపింగ్ యార్డుకు తరలింపజేశారు. కార్యక్రమంలో జోనల్ హెడ్ రామకృష్ణ, శివరాజ్, మల్లికార్జున్, జ్ఞానేశ్వర్, నసీర్ మహమ్మద్, యోగిరాజ్, రవీందర్‌రెడ్డి, పర్వీన్ తజబీ, మణియమ్మ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం 2023 సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బుక్స్, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం.
– మోతీనగర్